http://www.agnidharanews.com

# అగ్నిధార

సోమవారం 1 సెప్టెంబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా

- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధిస్తోంది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సవాల్
- కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు నిజాలు తెలియాలి
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తా
- రేవంత్ ప్రభుత్వం నడుపుతున్నారా..?, సర్కస్ కంపెనీ నడుపుతున్నారా..?

# చర్చను తప్పుదోవ పట్టించొద్దు



- సీబీఐ కావాలా..? సీబీసీఐడీ కావాలా..?
- ఏ విచారణ కావాలో తేల్చుకోండి
- హరీష్ రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది: ముఖ్యమంత్రి రేవంత్
- 'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది
- వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు

హైదరాబాద్


కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై తెలంగాణ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత హరీష్ రావు అసంపూర్తి - మిగతా3లో


## చర్యలన్నీ అప్పుడే..

- కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- 'కాళేశ్వరం రిపోర్టుపై సాయంత్రం చర్చ జరుగుతుంది
- కాళేశ్వరం కమిషన్ రిపోర్టును హౌస్‌లో ఫ్లోర్ లీడర్లకు హార్డ్ కాపీ ఇచ్చాం
- మెంబర్స్ అందరికీ సాఫ్ట్ కాపీనే ఇచ్చాం
- సభలో సాయంత్రం చర్చ ఉంటుంది
- ఎంత ఆలస్యం అయినా ఈ రోజు సభలో కాళేశ్వరంపై సంపూర్ణ చర్చ జరుగుతుంది.

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరుగుతోంది. పంచాయతీరాజ్, మున్సిపల్ బిల్లుల సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మరోవైపు.. కాళేశ్వరం రిపోర్టుపై ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు చర్చ జరుగుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'కాళేశ్వరం రిపోర్టుపై - మిగతా3లో





## భారత్‌ను టార్గెట్ చేయండి.. యూరప్ దేశాలను కోరిన అమెరికా..!

- ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి.
- తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్‌హౌస్ కోరినట్లు సమాచారం.
- మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్

## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది
- ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం
- ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ



హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం(ఆగస్టు 30) జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేసిన అన్ని ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించి ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు అయా జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ఎన్నికల. సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని పేర్కొంది. సెప్టెంబరు 6వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ కోరింది. అలాగే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు - మిగతా3లో



## 'వీధికుక్కల కేసుతో నేనిప్పుడు వరల్డ్ ఫేమస్'

- జస్టిస్ విక్రమ్ నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- చిన్న చిన్న పనుల కారణంగా నేను న్యాయవాద వర్గాల్లో ప్రసిద్ధి చెందాను
- కానీ వీధికుక్కల కేసు కారణంగా ఈ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మొత్తం పౌర సమాజంలో నాకు గుర్తింపు ఇచ్చినందుకు వీధి కుక్కలకు కూడా నేను కృతజ్ఞుడను.

# హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారు
- భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారు
- ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసింది



హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బోరబండ సైట్-3, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని.. అలాగే భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారని తెలిపారు కిషన్‌రెడ్డి. ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసిందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రావడానికి హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 17వ తేదీ వరకు ఎలా - మిగతా3లో



## డ్రాగన్, ఏనుగు కలిసి ఆడాలి

- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక భేటీలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
- భారత్-చైనా దేశాలు స్నేహంగా ఉండటం సరైన నిర్ణయం
- ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉంది
- ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు..
- గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులు

# డ్రాగన్, ఏనుగు కలిసి ఆడాలి

**న్యూఢిల్లీ:** షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత్–చైనా దేశాలు స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమని అన్నారు. ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని జిన్‌పింగ్ చెప్పారు. గత ఏడాది కజన్‌లో ఇరువురి నేతల మధ్య జరిగిన భేటీని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులని అన్నారు. ఇరు దేశాల్లోని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామని చెప్పారు. పొరుగు దేశాలుగా తమ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల విజయాలకు దోహదపడే అంశాల్లో డ్రాగన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపిక అన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికంగా స్థిర, దృఢమైన సంబంధాలు దీర్ఘకాలం కొనసాగేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రపంచంలో శాంతి, శ్రేయస్సు కోసం భారత్–చైనాలు బాధ్యత తీసుకోవాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.

### నేరుగా విమానాలు నుంచి వాణిజ్యం వరకూ..
### బలపడుతున్న భారత్–చైనా బంధం

శాశ్వత శత్రువులు–శాశ్వత మిత్రులు అంటూ ఎవరూ ఉండరు, దీర్ఘకాలిక ప్రయోజనాలే ఉంటాయి, భారతదేశానికి ఎవరూ శత్రువు కాదు.. అంటూ ప్రధాని మోదీ చైనా పర్యటన ఉద్దేశాన్ని భారత్ ముందుగానే స్పష్టం చేసింది. షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం చైనాలో పర్యటిస్తున్న మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఉభయులూ చర్చించారు. భారత్–చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమని, ఇరుదేశాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యత తాము తీసుకున్నామని జిన్‌పింగ్ చెప్పారు. పొరుగుదేశాలు మధ్య స్నేహపూర్వక సంబంధాలను ఆకాంక్షించారు. డ్రాగ్రెన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపిక అన్నారు. మోదీ సైతం చైనాతో సానుకూల సంబంధాలకు భారత్ కట్టుబడి ఉందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో నిలకడైన పురోగతి సాధిస్తుండటాన్ని అగ్రనేతలు ఇరువురూ స్వాగతించారు. భారత్‌పై భారీ సుంకాలతో అమెరికా



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడుతున్న నేపథ్యంలో చైనా–భారత్ మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తి చూపుతున్నాయి.

### మోదీ–జిన్‌పింగ్ సమావేశంలో ముఖ్యాంశాలు

–బ్రిక్స్ సదస్సు కోసం పది నెలల క్రితం తాము సమావేశమైన అనంతరం ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో నిలకడైన పురోగతి సాధించడాన్ని ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వాగతించారు. తాము భాగస్వాములమని, శత్రువులం కాదని, తమ మధ్య విభేదాలు గొడవులుగా మారకూడదని అభిలషించారు.

–ఇరు దేశాల మధ్య సయోధ్యను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నట్టు మోదీ ప్రకటించారు. అయితే నిర్దిష్టమైన తేదీని వెల్లడించలేదు. కోవిడ్ మహమ్మారి నేపథ్యంలో ఈ విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు హాంకాంగ్, సింగపూర్ మీదుగా రాకపోకలు సాగించారు.

–కైలాశ్ మానససరోవర్ యాత్ర తిరిగి ప్రారంభం కావడాన్ని, టూరిస్ట్ వీసాల అంశాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. మౌంట్ కైలాశ్, మానసరోవర్ యాత్రను ఈ ఏడాది ప్రారంభంలో ఇండియా–చైనా తిరిగి ప్రారంభించాయి. గత నెలలో చైనా పౌరులకు టూరిస్టు వీసాల జారీని భారత్ ప్రారంభించింది. 2020లోనే కరోనా మహమ్మారి సమయంలోనే టూరిస్టు వీసాల జారీని ఇరుదేశాలు నిలిపివేశాయి.

–వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, సంబంధాలను మూడో దేశం కోణం నుంచి ఇరుదేశాలు చూడరాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఫెయిర్ ట్రేడ్, ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్ అంశాలు, టెర్రరిజం వంటి సవాళ్లపై కామన్ గ్రౌండ్‌ను విస్తరించుకోవాల్సిన అవసరం ఉందని సంయుక్త ప్రకటనలో ఉభయనేతలు నిశ్చితాభిప్రాయం వ్యక్తం చేశారు.

–2020 గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల సంబంధాలు క్షీణించాయి. కానీ ఉభయులూ విభేదాలు వీడి గత ఏడాది రష్యాలోని కజాన్‌లో సమావేశం కావడంతో సయోధ్యకు మార్గం సుగమమైంది. సైనిక బలగాల ఉపసంహరణతో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతలు నెలకొన్నాయని మోదీ, జిన్‌పింగ్ పేర్కొన్నారు.

–ఇండియా, చైనా మిత్రులుగా, మంచి ఇరుగుపొరుగుగా ఉండాల్సిన అవసరాన్ని జిన్‌పింగ్ నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్‌లో రెండూ కీలక సభ్యులని, ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం పరస్పరం కలిసి పనిచేయాల్సిన బాధ్యత తమ భుజస్కంధాలపై ఉందని అన్నారు.

–సరిహద్దు అంశాలను ఇరుదేశాల సంబంధాలకు ముడిపెట్టకుండా శాంతి, సుస్థిరత కోసం పాటుపడాలని జిన్‌పింగ్ అభిలషించారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్కోణం నుంచి చూడాలని, ద్వైపాక్షిక సంబంధాలు ఆరోగ్యకరంగా, సుస్థిర అభివృద్ధి దిశగా సాగాలని సూచించారు.

–చైనాతో సంబంధాలు మెరుగుపడటం అధిక జనాభా ఉన్న దేశాలుగా ఇరుదేశాలకు దోహదకారి అవుతుంది. చైనా కంపెనీల ఎదుగుదలకు అవకాశం ఇవ్వడం ద్వారా ఇండియన్ ఈవీ సెక్టార్‌కు ప్రయోజనం చేకూరుతుంది. భారతీయ మార్కెట్ల ద్వారా చైనా ఎకానమీ కూడా బలపడుతుంది. –సరిహద్దు వాణిజ్యాన్ని పునరుద్ధరించాలని ఈ నెల ప్రారంభంలో జరిగిన ఇరుదేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సమావేశంలో అంగీకారం కుదిరింది. ప్రస్తుతం ఉన్న టారిఫ్ అనిశ్చితుల సమయంలో ఈ చర్య ఉభయులకు ప్రయోజనకారిగా ఉంటుందని భావిస్తున్నారు. అరుదైన ఖనిజాలు, ఎరువులు, టన్నెల్ బోరింగ్ మెషీన్ల వంటి అంశాల్లో భారత్ అవసరాలకు అనుగుణంగా సహకరించేందుకు చైనా హామీ ఇచ్చింది.

–ట్రంప్ సుంకాల బాదుడుతో భారత్–అమెరికా మధ్య సంబంధాలు ఇబ్బందుల్లో పడిన తరుణంలో మోదీ–జిన్‌పింగ్ మధ్య సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. బీజింగ్‌కు న్యూఢిల్లీ చేరువవుతుందడంతో అమెరిక విదేశాంగ విధానాన్ని ఇరుకున పెట్టే అవకాశాలున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతిభా సేతు: 'మన్ కీ బాత్'లో 'యూపీఎస్సీ' పోర్టల్‌కు ప్రధాని కితాబు

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో ప్రసంగం 'మన్ కీ బాత్' 125వ ఎపిసోడ్‌లో యూపీఎస్సీ పోర్టల్ 'ప్రతిభా సేతు'ను ప్రశంసించారు, యూపీఎస్సీ అభ్యర్థులకు ఇది ఆశాదీపం అని అభివర్ణించారు. వేలాది మంది యూపీఎస్సీ అభ్యర్థులకు సహాయపడుతున్న 'ప్రతిభా సేతు' చొరవను ప్రతిభకు వారధిగా మోదీ పేర్కొన్నారు. యూపీఎస్సీ పరీక్షలలోని అన్ని దశలలో ఉత్తీర్ణులై, తుది మెరిట్ జాబితాలో చోటు దక్కించుకోలేకపోయిన అభ్యర్థులకు 'ప్రతిభా సేతు' తగిన వేదిక అని అన్నారు. ఈ పోర్టల్ యూపీఎస్సీలోని వివిధ పరీక్షల అన్ని దశలలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల డేటాను స్టోర్ చేస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల యజమాన్యాలు ప్రతిభా సేతు పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. అప్పుడు వారు అభ్యర్థుల డేటాబేస్‌ను యాక్సెస్ చేయడానికి అవకాశం ఉంటుంది.ఇది అభ్యర్థుల నియామకానికి ఉపయోగపడుతుంది.



# 'డేట్'కు పిలిచి.. రూ. 9 లక్షల బిల్లు ఎగ్గొట్టి..

**హాంకాంగ్:** హాంకాంగ్‌లో విచిత్ర ఉదంతం వెలుగు చూసింది. రూ. 9 లక్షల డిన్నర్ బిల్లుతో పాటు'డేట్'ను కూడా అక్కడే వదిలి వెళ్లిన హాంకాంగ్ 'లాయర్'ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాంకాంగ్‌లో న్యాయవాదిగా చలామణీ అవుతూ, లగ్జరీ డిన్నర్‌కు భారీగా ఆర్డర్ ఇచ్చి, ఆ మొత్తాన్ని ఎగ్గొట్టడమే కాకుండా, డేట్‌ను కూడా అక్కడే వదిలి వెళ్లిన 23 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతనితో డేట్‌కు వచ్చిన యువతి అతని పేరు వాంగ్ అని మాత్రమే తెలుసని పోలీసులకు వివరించింది. తనను ఒక విలాసవంతమైన రెస్టారెంట్‌లో వదిలివేసి, 80 వేల అమెరికన్ డాలర్లు (రూ.9 లక్షలు) చెల్లించకుండా వెళ్లిపోయాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఉదంతంలో పోలీసులు వాంగ్‌ను ట్సుంగ్ క్వాన్ ఓలో అదుపులోకి తీసుకున్నారు. ఘటన సమయంలో అతను ధరించినట్లు భావిస్తున్న దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 'ది స్టాండర్డ్' తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సెంట్రల్ డిస్ట్రిక్ట్ క్రైమ్ యూనిట్ దర్యాప్తులో ఉన్నాడు. సెంట్రల్‌లోని మాండరిన్ ఓరియంటల్ హోటల్‌లో విందు కోసం ఒ?క యువతిని డేట్ కు వాంగ్ ఆహ్వానించాడు. ఆ సమయంలో వాంగ్ ఆమెకు తాను న్యాయవాదినని పరిచయం చేసుకున్నాడు. డిన్నర్ సమయంలో వారు అత్యంత ఖరీదైన షాంపైన్ బాటిల్‌ను ఆర్డర్ చేశారు. మొత్తం బిల్లు రూ.



9లక్షలకు పైగానే వచ్చింది.

అయితే, ఆ బిల్లు చెల్లించే సమయానికి 'న్యాయవాది' వాష్‌రూమ్‌కు వెళ్లాలని 'డేట్'కు చెప్పి, అక్కడి నుంచి అదృశ్యమయ్యాడు. ఆమె ఫోనులో అతన్ని సంప్రదించేందుకు ప్రయత్నించినా, ఫలితం లేకపోయింది. దీంతో ఆమె ఈ విషయాన్ని పోలీసులకు తెలిపింది. తరువాత ఆమె స్నేహితుల సహాయం కోరగా, వారు డిన్నర్ బిల్లు చెల్లించారు. 'డేట్' బాధితురాలి ఫిర్యాదు దరిమిలా పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, విచారిస్తున్నారు.

# భారత్‌ను టార్గెట్ చేయండి.. యూరప్ దేశాలను కోరిన అమెరికా!

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని బూచిగా చూపి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి. ఈ క్రమంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్‌హౌస్ కోరినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్ యంత్రాంగం యూరప్ దేశాలను కోరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆంక్షలు విధించడంతోపాటు భారత్ నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును నిలిపివేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే విషయంపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇటీవల ట్రంప్ భేటీ అయ్యారు. యుద్ధం ముగించేందుకు అగ్రరాజ్యాధిపతి తీసుకుంటున్న చర్యలకు కొంత మంది యూరోపియన్ నాయకులు మద్దతు పలికినట్లు సమాచారం. అయితే భారత్‌కు వ్యతిరేకంగా ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలపై యూరోపియన్ దేశాలు మౌనంగా ఉన్నాయి. సుంకాలు విధించడాన్ని సమర్థించలేదు. అలా అని తప్పుబట్టలేదు. ఈ క్రమంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని ట్రంప్ పరిపాలనాధికారులు కోరడం గమనించాల్సిన విషయం



## భారత్ లాంటి దేశాన్ని చిన్నచూపు చూస్తారా?'



భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ప్రస్తుతం చైనా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఫుల్ స్టాప్ పడ్డ పలు ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా మోదీ.. చైనాలో అడుగుపెట్టారు. ఎప్పట్నుంచో భారత్‌తో సంబంధాల కోసం ఎదురుచూస్తున్న చైనా కూడా మోదీ పర్యటనకు ఘన స్వాగతం పలికింది. ఇదిలా ఉంచితే, భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతూ సుంకాలను 50 శాతం పెంచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై చైనాకు చెందిన అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకుడు ఎయిమర్ టాన్‌జెన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతి కోసం పాటుపడుతున్నానని చెప్పుకుంటున్న ట్రంప్‌కు కనీసం బుర్ర ఉంటే భారత్‌పై ఆ విధంగా సుంకాలు విధించే వాడు కాదంటూ మండిపడ్డారు. ప్రపంచ మార్కెట్ పరంగా చూసినా, కార్మికుల పరంగా చూసినా భారత్ అతి పెద్దదని, అటువంటి దేశంపై ట్రంప్ విజ్ఞత లేకుండా వ్యవహరించి తప్పు చేశాడన్నారు . ట్రంప్ తన బెదిరింపులతో లొంగదీసుకోవాలనుకోవడం, అందులోనూ భారత్ లాంటి దేశంపై సుంకాలతో కాలు దువ్వడం వంటిది అమెరికాకే మంచిది కాదన్నారు. ప్రస్తుతం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్–మోదీల మధ్య జరుగుతున్న చర్చలతో మరో కొత్త శకం ఆరంభం కానుందన్నారు. 'అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. భారత్‌ను బలవంతంగా లొంగిపోయేలా చేయాలనుకున్నారు. రష్యా ఆయిల్ కొంటే సుంకాలు విధించడం ఏంటి?,. భారత్ లాంటి దేశాన్ని తక్కువ చేసి చూడటం సమంజసం కాదనేది నా అభిప్రాయం. తెలివైన వారు ఎవరూ కూడా ఇలా వ్యవహరించరు. ట్రంప్ చర్య సరైనది కాదు. భారత్‌కు బెదిరింపులకు ఎదురొడ్డి నిలబడే శక్తి ఉంది.. అవకాశం కూడా ఉంది' అని ఎయిమర్ టాన్‌జెన్ స్పష్టం చేశారు.

## 'వీధికుక్కల కేసుతో నేనిప్పుడు వరల్డ్ ఫేమస్'



**తిరువనంతపురం:** దేశ వ్యాప్తంగా చర్చాంశనీయమైన సుప్రీంకోర్టులో వీధి కుక్కల కేసు తనని వరల్డ్ ఫేమస్ చేసిందంటూ జస్టిస్ విక్రమ్ నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా పౌర సమాజం తనకు శుభాకాంక్షలు చెప్పడం మరిచిపోలేని అనుభూతిని ఇచ్చిందని అన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ (ఎన్ఎస్ఎల్ఏ) నిర్వహించిన సమావేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న చిన్న పనులు కారణంగా నేను న్యాయవాద వర్గాల్లో ప్రసిద్ధి చెందాను. కానీ వీధికక్కల కేసు కారణంగా ఈ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మొత్తం పౌర సమాజంలో నాకు గుర్తింపు ఇచ్చినందుకు వీధి కుక్కలకు కూడా నేను కృతజ్ఞుడను. ఈ కేసును నాకు అప్పగించినందుకు మా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గువాయ్‌కి నా కృతజ్ఞతలు. సుప్రీం తీర్పును సవరించడంతో జంతు ప్రేమికులతో పాటు శునకాల నుంచి కూడా తనకు శుభాకాంక్షలు, ఆశీస్సులు అందుతున్నట్లు సందేశాలు వచ్చాయన్నారు. వీధి కుక్కల దాడులు, రేబిస్ బారినపడి పలువురు మరణించిన ఘటనలపై మీడియాలో వచ్చిన కథనాలను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో.. ఢిల్లీ ఎన్సీఆర్ లో వీధి కుక్కలన్నింటినీ డాగ్ షెల్టర్స్ కి తరలించాలని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆగస్టు 11న తీర్పు ఇచ్చింది. ఇందుకు ఆరు నుంచి ఎనిమిది వారాల గడువును ఢిల్లీ ప్రభుత్వానికి విధించిన సుప్రీం కోర్టు.. అవి మళ్లీ జనావాసాల్లోకి వస్తే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించింది. అదే సమయంలో శునకాల తరలింపును గనుక అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవంటూ జంతు ప్రేమికులను హెచ్చరించిది కూడా. ఈ నేపథ్యంలో ఈ తీర్పు సమంజసం కాదంటూ జంతు ప్రేమికులు ఆందోళనకు దిగారు. కొందరు(వీళ్లలో రాజకీయ ఇతర రంగాల ప్రముఖులు) సోషల్ మీడియాలో అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. మరికొందరు నేరుగా కోర్టును ఆశ్రయించారు. దీనితో ఆదేశాలను పునఃపరిశీలిస్తానని హామీ ఇచ్చిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్.. ఈ పిటిషన్‌ను ముగ్గురు జడ్జిలతో కూడిన విస్తృత ధర్మాసనానికి బదిలీ చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీన్ని విచారించింది.రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించింది.

## పంజాబ్ వరదలు.. నాలుగు దశాబ్దాల తర్వాత అత్యంత తీవ్రమైన విపత్తు



**ఇంటర్నెట్ డెస్క్ :** పంజాబ్ రాష్ట్రం నాలుగు దశాబ్దాలలో ఎన్నడూ లేనంత అత్యంత తీవ్రమైన వరదలను ఎదుర్కొంటోంది. 1988 తర్వాత ఇంతటి అత్యంత భయానక విపత్తును పంజాబ్ ప్రజలు చూడలేదు. సట్లెజ్, బియాస్, రావి నదులు, ఇతర వాగులు, వంకలు ఉప్పొంగడంతో గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, తరన్ తారన్, కపూర్తల, ఫిరోజ్‌పూర్, ఫాజిల్కా, హెూషియార్‌పూర్ జిల్లాలలో వందలాది గ్రామాలు మునిగిపోయాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లోని క్యాచ్‌మెంట్ ఏరియాలలో అధిక నీటి ప్రవాహం, భాక్రా, పాంగ్, రంజిత్ సాగర్ డ్యామ్‌ల నుండి నీటి విడుదల కారణంగా పంజాబ్ కు ఇంతటి స్థాయిలో వరదలు సంభవించాయి. ఫలితంగా దాదాపు 1,018 గ్రామాలు వరదల బారిన పడ్డాయి. వీటిలో గురుదాస్‌పూర్‌లో 323, కపూర్తలలో 115, అమృత్‌సర్‌లో 100 గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది ఎకరాల పంట పొలాలు, ప్రధానంగా వరి పొలాలు నీట మునిగిపోయాయి. రైతులకు భారీ నష్టం వాటిల్లింది. వరదల కారణంగా 23 మంది మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి. పఠాన్‌కోట్‌లో 8, హెూషియార్‌పూర్‌లో 7 గురు వరదల కారణంగా మృతి చెందారు.

# చర్చను తప్పుదోవ పట్టించొద్దు

-మొదటిపేజీ తరువాయి

సమాచారంతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015, మార్చి 13వ తేదీన కేంద్ర మంత్రి ఉమా భారతి.. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత ఉందని లేఖ రాశారని సీఎం తెలిపారు. 205 టీఎంసీల నీటి లభ్యత ఉందని ఆమె చెప్పినట్లు సభకు వెల్లడించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టుకోవాలని అప్పటి కేంద్ర మంత్రి చెప్పారన్నారు. రికార్డులను తొక్కిపెట్టి ప్రాజెక్ట్ డిజైన్ మార్చారంటూ బీఆర్ఎస్ పై ముఖ్యమంత్రి రేవంత్ మండిపడ్డారు.

**హరీష్ రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది. వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. చర్చను తప్పుదోవ పట్టించొద్దు. మీరు ఏం విచారణ కోరుకుంటున్నారో చెప్పండి. ఈడీ, సీబీఐ, సిట్, సీఐడీ ఏది కావాలో చెప్పండి. రాష్ట్రాన్ని దోపిడీ చేసి మళ్లీ తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రాణహితలో నీళ్లు ఉన్నాయని ఉమాభారతి లేఖలో ఉంది.

నీళ్లు ఉన్నాయని చెప్పిన తర్వాత మళ్లీ ఎందుకు అడిగారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పలేదు. అప్పట్లో చర్చంతా ప్రాజెక్టు ఎత్తు గురించే జరిగింది. 148 మీటర్ల ఎత్తులో కట్టుకోవాలని మహారాష్ట్ర చెప్పింది. ప్రాజెక్టు లొకేషన్ ఎందుకు మార్చారో చెప్పండి. కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలిగినట్లున్నాయి. రూ.లక్ష కోట్లు కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే కాళేశ్వరం నిర్మాణం జరిగింది. రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు. అన్ని అంశాలపై చీఫ్ ఇంజినీర్ హరిరామ్ స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని కమిషన్ నివేదిక చెప్పింది. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని కమిషన్ నివేదిక చెప్పింది. ఆంధ్రా పాలనలో అన్యాయం జరిగింది కాబట్టే తెలంగాణ తెచ్చుకున్నాం ఏనుగులను తినేవాళ్లు పోయారు.. పీనుగులను తినేవాళ్లు వచ్చారు. నిజాలు తెలుస్తాయనే నివేదికపై చర్చను అడ్డుకుంటున్నారు. మీరు చేసిన తప్పులు ఎంత దాచాలన్నా దాగవు. అర్ధరాత్రి 2 గంటల వరకైనా చర్చకు సిద్ధం' అని అన్నారు.

**సీబీఐ కావాలా..? సీబీసీఐడీ కావాలా..?**

**ఏ విచారణ కావాలో తేల్చుకోండి**

అసంపూర్తి సమాచారంతో హరీష్ రావు తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం (ఆగస్టు 31) కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో లఘుచర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. ప్రాణహిత చేవెళ్లలో నీరు అందుబాటులో ఉంది. హైడ్రాలజీ అనుమతులు ఇస్తున్నామని ఆనాటి కేంద్ర మంత్రి ఉమా భారతి అక్టోబర్ 24, 2014 న స్పష్టంగా చెప్పారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. 205 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని లెటర్ రాస్తే.. హరీష్ రావు మళ్లీ పరిశీలించాలని మళ్లీ లేఖ రాశారన్నారు. బీఆర్ఎస్ నేతల తప్పుడు విధానాలతో మళ్లీ పరిశీలించాలని లేఖ రాశారని సీఎం తెలిపారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి సర్టిఫికెట్ తీసుకున్నాక మళ్లీ పరిశీలించాలని ఎవరైనా అడుగుతారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

2009 లో కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నీరు అందుబాటులో ఉందని అనుమతి నిచ్చిందన్నారు. ఈ రికార్డులను కావాలనే ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొక్కిపెట్టింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టులో వాస్తవాలని బయటపెట్టారనే వారిపై విషం చిమ్ముతున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. హరీష్ రావు తప్పు చేశారని నివేదికలోని పేజీ నెంబర్ 98 లో స్పష్టంగా పొందుపరిచారని ముఖ్యమంత్రి వివరించారు. సీబీఐ కావాలా, సీబీ సీఐడీ కావాలా ఏ విచారణ కావాలో చెప్పకుండా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అసంపూర్తి సమాచారంతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన హరీష్ రావు వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి కోరారు.

హరీష్ రావు చెప్పిన అబద్దాన్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారని, ఆనాడు మంత్రిగా ఉన్న హరీష్ రావు ఈనాటికీ మంత్రిగా ఉన్నట్టుగానే భావిస్తున్నారన్నారు. నీరు అందుబాటులో ఉందని చెప్పినా మళ్లీ పరిశీలించాలని లేఖ రాయాల్సిన అవసరం ఏమొచ్చిందని ముఖ్యమంత్రి నిలదీశారు. ప్రాజెక్టు నిర్మించుకుంటామని వాదించకుండా.. పేరు మార్చి ఊరు మార్చి దోపిడీకి పాల్పడ్డారని సీఎం రేవంత్ ఆరోపించారు. 2014 లో నీరు అందుబాటులో ఉందని చెప్పిన విషయం దాచి 13 మార్చి 2015 న ఉమా భారతి లేఖను పట్టుకుని హరీష్ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యాసాగర్ రావు బతికి ఉంటే వీళ్ల అబద్ధాలు వినలేక అదే కాళేశ్వరంలో దూకి ఆత్మహత్య చేసుకునేవారన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టొద్దని ఎప్పుడూ చెప్పలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఎత్తు తగ్గించుకోవాలని మాత్రమే వాళ్లు సూచించారు. నిజాం కంటే ధనవంతుడు కావాలన్న దుర్బుద్ధితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేశారని ఆరోపించారు. మేడిగడ్డ దగ్గర కట్టాలని కేసీఆర్, హరీష్ ముందే నిర్ణయించుకున్నాక రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీని నియమించారని సీఎం అన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక వారికి అనుకూలంగా లేదని ఆ నివేదికను తొక్కిపెట్టి వాళ్లు అనుకున్న చోట ప్రాజెక్టు కట్టారని ఆరోపించారు. వీళ్ల ఉద్దేశమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు తరలించడం.. వీళ్ల ప్రణాళికలకు ఆదిలోనే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అడ్డు చెబితే ఆ నివేదికను కనిపించకుండా మాయం చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే తెలంగాణ తెచ్చుకున్నామన్న సీఎం రేవంత్.. ఏనుగులను తినేవాళ్లు పోయారనుకుంటే పీనుగులను తినేవాళ్లు వచ్చారన్నారు. ఇప్పటికీ హరీష్ రావు మొండి వాదనకు దిగుతున్నారు. రిటైర్డ్ ఇంజనీర్స్ కమిటీ నివేదికను పట్టించుకోకుండా దురుద్దేశ పూర్వకంగా రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టారని ఘోష్ కమిషన్ నివేదికలో పేజీ నెంబర్ 63 లో స్పష్టంగా చెప్పారన్నారు. నిపుణుల కమిటీ విచారణలో తన మామ, బావమరిది చేశారని హరీష్ రావు తన నిస్సహాయతను ఒప్పుకున్నారని 65వ పేజీలో స్పష్టంగా ఉంది. అందుకే నివేదికపై చర్చ జరగకుండా హరీష్ రావు ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా ఏ విధమైన విచారణ చేపట్టాలో హరీష్ రావు చెప్పాలని ముఖ్యమంత్రి కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్ని రోజులైనా చర్చిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు నిజాలు తెలియాలని చెప్పుకొచ్చారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై లఘుచర్చను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హరీష్‌రావు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రతి కౌంటర్ ఇచ్చారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా అని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వం నడుపుతున్నారా..?, సర్కస్ కంపెనీ నడుపుతు న్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ నేతలు యత్నిస్తున్నారని ఫైర్ అయ్యారు. పీసీ ఘోష్ కమిషన్ విచారణ నిష్పాక్షికంగా జరిగిందా..? అని



ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. చట్టాన్ని తుంగలో తొక్కి ఏకపక్షంగా కమిషన్ నివేదిక ఇచ్చిందని విమర్శించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చట్టం ముందు నిలబడదని చెప్పుకొచ్చారు. కమిషన్ రిపోర్టుపై రూల్స్ పాటించనందునే తాము హైకోర్టుకు వెళ్లామని తెలిపారు. హై కోర్టులో వాదనలు ఉన్నాయని తెలిసి కూడా ఆదరాబాదరాగా రేవంత్ ప్రభుత్వం అసెంబ్లీలో నివేదిక పెట్టిందని మండిపడ్డారు హరీష్‌రావు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆదివారం హడావుడిగా చర్చ అంటేనే.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఏంటో అర్థమైందని విమర్శించారు. కేసీఆర్‌కు, తనకు కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ 8బీ కింద నోటీసులు ఇవ్వలేదని పేర్కొన్నారు. 8బీ కింద నోటీసులు ఇవ్వకపోతే రిపోర్టు చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. సభ్యులకు 8బీ, 8సీ కింద నోటీసులు ఇవ్వాలని చట్టంలో ఉందని ఉద్ఘాటించారు. గతంలో ఇలాంటి అంశాలపై ఇందిర, అద్వానీ కూడా కోర్టుకెళ్లారని హరీష్‌రావు పేర్కొన్నారు.

# టీఆర్ నెంబర్‌తో చలాన్లకు చెక్

**నిజామాబాద్ :** తెలంగాణలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చలాన్లతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. వాహనం రోడ్డుపైకి వచ్చిన తర్వాత ఎప్పుడు, ఎక్కడి నుంచి ప్రమాదం ఎదురవుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా నడిపినా.. ఎదుటి వ్యక్తి అజాగ్రత్తగా నడిపితే ప్రమాదం తప్పదు. ఇలాంటి సంఘటనల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుతుంది. అయినప్పటికీ కొంతమంది నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా, ట్రాఫిక్ చలాన్ల నుండి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్‌లను మార్చి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ట్రిక్స్ వాడటం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా... పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను పెంచారు. వాహనదారుడు మితిమీరిన వేగంతో వెళ్లడం, సిగ్నల్ జంపింగ్ వంటి తప్పిదాలకు పోలీసులు నేరుగా జరిమానాలు విధిస్తున్నారు. అయితే.. కొంతమంది వాహనదారులు ఈ చలాన్లను తప్పించుకోవడానికి వింత పద్ధతులు అవలంబిస్తున్నారు. వాహన నంబర్ ప్లేట్లను మార్చడం.. వాటిలో నుంచి ఒక అంకె తొలగించడం.. వాటి స్థానంలో రాజకీయ నినాదాలు లేదా నేతల పేర్లు రాయడం లాంటి పనులు చేస్తున్నారు. పట్టుబడినపుడు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇక మరికొందరు నంబర్ స్పష్టంగా కనిపించకుండా పేపర్ అంటించడం, మట్టి రాసేయడం, వెనక్కి తిరిగి కాళ్లు పెట్టడం లేదా చేతులు కప్పేయడం వంటి ప్రమాదకర చర్యలకు కూడా వెళ్తున్నారు. ఈ ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో వాహనం ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక నంబర్‌లో సగ భాగం మాత్రమే కనిపించేలా దాచేస్తే పోలీసులు వెతికినా యజమాని ఎవరో కనుక్కోలేని స్థితి వస్తోంది. ఇలాంటి పనులకు పాల్పడుతూ చాలా మంది ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకుంటున్నారు.కొత్త వాహనం కొన్నప్పుడు మొదట తాత్కాలిక టీఆర్ నంబర్ వస్తుంది. నెలలో శాశ్వత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ కొందరు



ఏళ్ల తరబడి టీఆర్ నంబర్‌తోనే వాడుతున్నారు. ఈ టీఆర్ నంబర్ ద్వారా అయితే చలాన్లు విధించే అవకాశం ఉండదు అనే కారణంగా ఇలాంటి పనులు చేస్తున్నారు. అయితే ఇలాంటి వారిని పోలీసులు గుర్తించినప్పుడు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బాన్సువాడలో పెద్ద మోసం బయటపడింది. హైదరాబాద్ నుంచి దొంగతనం చేసిన వాహనాలను తక్కువ ధరకు స్థానికులకు అమ్మేశారు.పత్రాలు లేకపోయినా చవకైన ధరకు వాహనం వస్తుందని నమ్మిన వారు మోసపోయారు. తనిఖీల్లో ఆ వాహనాలు పట్టుబడటంతో పోలీసులు అసలు కథ బయటపెట్టారు. అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ.. పత్రాలు సరిగా లేని వాహనాలు కొనకూడదని సూచించారు. బాన్సువాడ సీఐ అశోక్ మాట్లాడుతూ.. వాహనాల తనిఖీలు కఠినంగా కొనసాగుతున్నాయి.. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు తప్పవు.. పత్రాలు లేకుంటే వాహనం స్వాధీనం చేసుకుంటాం.. నంబర్ తప్పు అయితే నేరుగా కేసు నమోదు చేస్తా అని స్పష్టం చేశారు. ఎక్కువగా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

## చర్చలన్నీ అప్పుడే..

-మొదటిపేజీ తరువాయి

సాయంత్రం చర్చ జరుగుతుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును హౌస్‌లో ఫ్లోర్ లీడర్లకు హార్డ్ కాపీ ఇచ్చాం. మెంబర్స్ అందరికీ సాఫ్ట్ కాపీనే ఇచ్చాం. సభలో సాయంత్రం చర్చ ఉంటుంది. ఎంత ఆలస్యం అయినా ఈ రోజు సభలో కాళేశ్వరంపై సంపూర్ణ చర్చ జరుగుతుంది. కేసీఆర్ తరఫున హరీష్ రావుకి కాపీ ఇచ్చాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంటాం. కోర్టు విషయాలపై మాట్లాడను. సభలోనే అన్ని మాట్లాడతాం. చర్చ తర్వాతనే తదుపరి విచారణ ఏంటి దానిపై నిర్ణయం ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం

-మొదటిపేజీ తరువాయి

వేచి ఉండాల్సి వచ్చిందో కూడా ప్రధానమంత్రి మోదీ వివరించారని తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్ అవశ్యకత గురించి కూడా ప్రధాని మోదీ చెప్పారని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాటలను గుర్తు చేశారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

-మొదటిపేజీ తరువాయి

ప్రచురించాలని, సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యంతరాలు, వినతులు స్వీకరించాలని సూచించింది. ఇక సెప్టెంబర్ 8వ తేదీన జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 9వ తేదీన అభ్యంతరాలు, వినతులు పరిష్కరించాలని కోరింది. ఇక సెప్టెంబర్ 10వ తేదీన తుది ఓటర్ల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాలు ముద్రించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలావుంటే ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. గడువు ముగిసినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.

## సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్

**హైదరాబాద్ :** తెలంగాణలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు హెచ్చరించారు. ఐదు నెలలుగా కమిషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.తెలంగాణలోని రేషన్ డీలర్లు .. ప్రజలు, ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అసలేం జరిగింది.. ఎందుకు రేషన్ డీలర్లు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే.. పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేసేది లేదని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ కమిషన్ బకాయిల విడుదల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతుందని.. ఈ సమస్య పరిష్కారం కోసమే తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేయబోతున్నట్లు ప్రకటించారు.రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. గురువారం నాడు రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. ఈక్రమంలోనే సెప్టెంబర్ 1న రేషన్ దుకాణాల బంద్ గురించి వారు ప్రకటన చేశారు. అలానే వారి ఆందోళనకు సంబంధించిన కార్యాచరణను కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. సెప్టెంబర్ 4వ తేదీన రేషన్ డీలర్లంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలానే రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. ఇప్పటికే తాము అన్ని జిల్లాల కలెక్టర్లకు, సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి.. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమిషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమిషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమిషన్ కూడా చెల్లించలేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5 నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

## కాళేశ్వరంపై సెటిల్‌మెంట్... రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి కేరళ పర్యటన మతలబు ఏంటి..? అని ప్రశ్నించారు. బుక్ రిలీజ్ కోసం రేవంత్‌రెడ్డి కేరళ వెళ్లారంటే నమ్మేలా లేదని నిలదీశారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నివేదికపై కీలక చర్చ జరుగుతున్నపుడు ఈ కేరళ టూర్ ఏంటని..? ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం చర్చ కేరళలో ఎందుకు..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డితో, కేసీఆర్ తన మనిషిని కేరళకు పంపించారనే అనుమానం కలుగుతోందని విమర్శించారు. ఇద్దరు కలిసి కేరళకు వెళ్లారా..? అక్కడే కాళేశ్వరంపై సెటిల్‌మెంట్ జరుగుతుందా..? అని ప్రశ్నించారు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి.

కాళేశ్వరం స్కామ్ గుణపాఠం కావాలి..

ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో పైడి రాకేశ్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. తెలంగాణ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చనున్న కాళేశ్వరంపై అసెంబ్లీలో ఇవాళ కీలక చర్చ జరుగుతోందని తెలిపారు. భవిష్యత్ తరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ గుణపాఠం కావాలని హెచ్చరించారు. అప్పట్లో స్వాతంత్ర్య సమరయోధుల కోసం అండమాన్ జైల్ కట్టారని.. ఇప్పటికీ దాని గుర్తులు, ఆనవాళ్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో అవినీతి, అక్రమాలు చేసిన వారికోసం ప్రత్యేక జైలు కట్టించి అందులో ఉంచాలని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి.

వారి గుండెల్లో భయం పుట్టాలి..


అప్పుడే రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు తెలంగాణ ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. ఆ ప్రత్యేక జైల్ చూసినప్పుడల్లా అవినీతి రాజకీయ నాయకుల గుండెల్లో భయం పుట్టాలని హెచ్చరించారు. కాళేశ్వరం మీద చర్చ పెట్టి ఇంత అత్యవసరంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు కేరళ వెళ్లినట్లని ప్రశ్నల వర్షం కురిపించారు. బహుశా కేసీఆర్ మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముందస్తు కోసం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణు గోపాల్.. రేవంత్ రెడ్డిని కేరళ పిలిచినట్లు ఉన్నారని విమర్శించారు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి.

# సంపాదకీయం

## ఊపందుకొంటున్న స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి.యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు.స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు.కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది.అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది.వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది.కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి.మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది.అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది.ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది.మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు.ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ.250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు.అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది.భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు.అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది."అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న. విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు..2025 ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో డీఏపీ మొత్తం దిగుమతులు దాదాపు 45.7 లక్షల టన్నులు. యూరియా దాదాపు 56 లక్షల టన్నులు. ఎరువుల తయారీలో ఇది చాలా కీలకం.దేశీయంగా అవసరమైన ఖనిజాల కొరతతో పాటు అభివృద్ధి చెందిన మైనింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థ లేకపోవడం.లిథియం, కోబాల్ట్, మెగ్నీషియం, నికెల్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. అయితే, ఈ కీలకమైన ఖనిజ నిల్వలు భారత్‌లో పరిమితంగానే ఉన్నాయి. లేదంటే నిల్వలు ఉన్నప్పటికీ.. మైనింగ్ సాధ్యమయ్యే పరిస్థితి లేదు.ఆర్థిక వ్యవహారాల విశ్లేషకులు, జర్నలిస్ట్ నరేంద్ర తనేజా మాట్లాడుతూ, "భారతీయ పరిశ్రమలు ముడి చమురు, పెట్రోకెమికల్స్ దిగుమతులపై ఆధారపడి ఉన్నాయి. పెట్రోకెమికల్స్‌పై ఆధారపడని రంగం దాదాపుగా అరుదు. కానీ, ఈ అవసరాలన్నింటికీ భారత్ దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్‌లో ముడిచమురు నిల్వలు లేవని కాదు, కానీ అవి ఉన్నచోట్ల వాటిని వెలికితీయడంలోనూ సవాళ్లున్నాయి" అని అన్నారు.భారత్ దేశీయ రక్షణ రంగ ఉత్పత్తిని ప్రోత్సహించినప్పటికీ, రక్షణ పరమైన అవసరాల కోసం ఇప్పటికీ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడి ఉంది.యుద్ధ విమానాల నుంచి జలాంతర్గాముల వరకు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కూడా భారత్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది.2023 గణాంకాల ప్రకారం, భారత్ తన రక్షణ బడ్జెట్‌లో 36 శాతం దిగుమతులపైనే ఖర్చు చేసింది.జెట్ ఇంజిన్లు, రాడార్ల వంటి హైటెక్ పరికరాలను భారత్ ఇప్పటికీ దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది.ఇంకా, అధునాతన ఆయుధాల కోసం కూడా విదేశాలపై ఆధారపడుతోంది భారత్ దేశీయంగానూ రక్షణ రంగ ఉత్పత్తిని పెంచింది. 2014 – 15లో భారత్ రూ.46,429 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తులను తయారుచేయగా, అది 2023 – 24 నాటికి 1.27 లక్షల కోట్లకు పెరిగింది.

## సమన్వయ లోపంతోనే యూరియా కష్టాలు




తెలంగాణలో వానాకాలం పంటలకు అవసరమైన ఎరువులు దొరక్క రైతులు ఆందోళన చెందుతుంటే, ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలపై దృష్టి సారించిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ఈ యూరియా కొరత ఎందుకు వచ్చింది? తెలంగాణలో అన్నదాతలు యూరియా కోసం వానలో తడుస్తూ సరఫరా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం సరిహద్దుల వరకు ఇదే దృశ్యం. చివరికి విసిగి వేసారి రాస్తారోకోలు కూడా నిర్వహించారు. ఇది కేవలం రైతుల సమస్యగానే కాక, రాజకీయంగా కూడా చిచ్చు రేపుతోంది. వానాకాలంలో పత్తి, వరి పంటలకు యూరియా డిమాండ్ అధికంగా ఉంటుంది. ఈ ఖరీఫ్‌లో 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా. కేంద్రం 9.8 లక్షల టన్నులు కేటాయించినా, ఆగస్టు నాటికి 5.4 లక్షల టన్నులే రాష్ట్రానికి చేరాయి. దాంతో 3 లక్షల టన్నుల లోటు ఏర్పడింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రం మధ్య ఆరోపణల యుద్ధం, సమన్వయ లోపం వల్ల రైతులు నష్టపోయారు. సమయానికి ఒత్తిడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత యూరియా అవసరం మరింత పెరిగింది. ఎకరానికి 170 కిలోల వినియోగం ఉంది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. భారీ వర్షాలతో యూరియా కొరత రాష్ట్రవ్యాప్తంగా మరింత తీవ్రమైంది. ప్రపంచ సరఫరా గొలుసులో అంతరాయాలు, సహజవాయువు ధరల పెరుగుదల, చైనా వంటి దేశాల ఎగుమతి పరిమితులు యూరియా దిగుమతులపై ప్రతికూల ప్రభావం చూపాయి. యుద్ధ ఉద్రిక్తతలు కూడా దిగుమతి సమస్యలను మరింత పెంచాయి. వర్షాకాలం రాకముందే, మార్చి నెల నుంచే యూరియా నిల్వలను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఘోరంగా విఫలమైంది. వర్షాకాలం సమీపిస్తోందని ముందుగానే అంచనా వేసి, యూరియా నిల్వల కోసం కేంద్ర అధికారులతో సంప్రదింపులు జరపడంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర అధికారులు, వ్యవసాయ శాఖ మంత్రి ఏప్రిల్%-%మే నెలల్లోనే ఢిల్లీకి వెళ్లి యూరియా నిల్వలను సమీకరించేవారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పద్ధతిని అనుసరించకపోవడం వల్లే ఈ రోజు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ హల్‌చల్ చేస్తోంది. సబ్సిడీ యూరియా పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలు, అధిక ధరలు, కఠిన రేషన్ విధానాలు రైతులకు మరింత ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఇటీవలి కాలంలో డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డీఈఎఫ్) వినియోగం గణనీయంగా పెరిగింది. నూతన డీజిల్ వాహనాలకు ఇది తప్పనిసరి కావడంతో, డీఈఎఫ్ తయారీలో యూరియాను వినియోగిస్తున్నారనే సమాచారం ఉంది. ఫలితంగా వ్యవసాయానికి కేటాయించిన సబ్సిడీ యూరియా పారిశ్రామిక అవసరాలకు మళ్లిపోయే అవకాశం ఉంది. ఈ దందాను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ అధికారులను రంగంలోకి దించి, కఠిన చర్యలు తీసుకోవాలి. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ 145 పని దినాల్లో 78 రోజులు నిలిచిపోయింది. సాంకేతిక సమస్యలు, అమ్మోనియం లీకేజీతో ఉత్పత్తి నిలిచిందని యాజమాన్యం చెబుతోంది. ఈ ప్లాంట్ సామర్థ్యం ఏటా 12 లక్షల టన్నులు. షట్‌డౌన్ ప్రభావం తెలంగాణ వాటాపై పడింది. యూరియా కొరత వెనుక ప్రపంచ, దేశీయ సరఫరా సమస్యలు, పెరిగిన సాగు, స్థానిక ఉత్పత్తి అంతరాయాలు, బ్లాక్ మార్కెటింగ్, రాజకీయ సమన్వయ లోపం ఉన్నాయి. రైతు కష్టాలు తీరాలంటే సమయానికి సరఫరా, పారదర్శక పంపిణీ, తగిన బఫర్ స్టాక్‌లు, సమన్వయంతో కూడిన ప్రణాళిక తప్పనిసరి. లేకపోతే ప్రతి ఏడాది రైతులకు కష్టాలే మిగులుతాయి.

## భిన్న దేశాలతో దౌత్య సంబంధాలు



అంతా సవ్యంగా ఉన్న రోజుల్లో భిన్న దేశాలతో దౌత్య సంబంధాలు సాఫీగా సాగి పోతాయి. కానీ సవాళ్లు ఎదురయ్యే కాలంలో వాటిని నిలబెట్టుకోవటం, కొత్త బంధాలు ఏర్పర్చుకోవటం సులభం కాదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వైఖరి కారణంగా భారత్–అమెరికా సంబంధాల్లో ఏర్పడిన ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జపాన్‌లో రెండు రోజుల పర్యటన ప్రారంభించారు. ఈ నెల 31న, ఆ మర్నాడూ చైనాలోని తియాన్‌జిన్‌లో జరగబోయే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో కూడా ఆయన పాలుపంచుకుంటారు. జపాన్‌తో మనకు చిరకాల మైత్రి ఉంది. మన స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ)ని స్థాపించి పోరాడినప్పుడు అన్ని విధాలా చేయూతనందించింది జపానే. స్వాతంత్ర్యానంతరం ఆ బంధం మరింత బలపడింది. రెండో ప్రపంచ యుద్ధ పరిసమాప్తి అనంతరం లాంఛనంగా 1951 సెప్టెంబర్ 8న శాన్‌ఫ్రాన్సిస్కో శాంతి ఒప్పందం కుదిరినప్పుడు జపాన్‌కు పాక్షిక సార్వభౌమత్వం మాత్రమే ఇవ్వాలన్న నిబంధనను మన దేశం తీవ్రంగా వ్యతిరేకించి సంతకం చేసేందుకు నిరాకరించింది. అందుకు జపాన్ ఈనాటికీ మన పట్ల కృతజ్ఞతగా ఉంటుంది. తొలిసారి 2014లో ఎన్డీయే సర్కారు ఏర్పడినప్పుడే మోదీ జపాన్‌ను సందర్శించారు. ఈ దశాబ్ద కాలంలో ఇరు దేశాల సంబంధాలూ మోదీ అన్నట్టు ఎన్నో రెట్లు పెరిగాయి. మన దేశంలో ప్రస్తుత జపాన్ పెట్టుబడుల విలువ 4,200 కోట్ల డాలర్లు. దేశంలోని ఢిల్లీ, ముంబై, కోల్‌కతా మెట్రో రైలు ప్రాజెక్టులు జపాన్ ఆర్థిక సహకారంతో సాకారమయ్యాయి. ఢిల్లీ%-%ముంబై పారిశ్రామిక వాడ, సెమీకండక్టర్లు తదితరాలపై జపాన్ ముద్ర బలంగా ఉంది. ముంబై%-%అహ్మదాబాద్ మధ్య సాకారం కానున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు అత్యాధునిక ఈ%-%10 రకం బుల్లెట్ రైలును అందించాలని జపాన్ నిర్ణయించింది. వచ్చే పదేళ్లలో మన దేశంలో జపాన్ పెట్టుబడుల్ని పది లక్షల కోట్ల యెన్‌ల(6,800 కోట్ల డాలర్ల) స్థాయికి తీసుకెళ్లాలని మోదీ, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా శిఖరాగ్ర సమావేశంలో నిర్ణయించటం, పెట్టుబడులతోపాటు నవీకరణ, పర్యావరణం, ఆరోగ్యం తది తరాల్లో కలిసి పనిచేయాలనుకోవటం... రాగల అయిదేళ్లలో భిన్న రంగాల నిపుణుల సేవలు పొందేందుకు పరస్పరం అయిదు లక్షల మందిని బదలాయించుకోవాలనుకోవటం భారత్, జపాన్‌ల మైత్రి పటిష్ఠతకు నిదర్శనం. ఈ క్రమంలో సహజంగానే సవాళ్లుంటాయి. స్వేచ్ఛాయుత, శాంతియుత, సంపద్వంత ఇండో%-%పసిఫిక్ ఆవిర్భవించాలన్న నినాదం అమెరికా ఛత్రఛాయలో ఏర్పడింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంత సరిహద్దుల విషయంలో చైనాతో జపాన్‌కు తగాదా లేకున్నా, దాని దూకుడు పెద్ద సమస్యగా మారింది. చైనా తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల వల్ల జపాన్‌కు ఎగుమతుల సమస్య ఏర్పడుతోంది. చైనాను కట్టడి చేయాలన్న బృహత్తర పథకానికి ఈ వివాదం తోడ్పడుతుందని అమెరికా భావించి మనల్ని అందులో కీలక భాగస్వామిని చేసింది. సుంకాల వివాదంలో ఇది ఎటు పోతుందన్న ఆందోళన జపాన్‌కు సహజంగానే ఉంటుంది. అయితే తమ వైఖరి మారబోదని మోదీ చెప్పటం జపాన్‌కు ఊరటనిచ్చే అంశం. ఇండో%-%పసిఫిక్ విషయంలో మన వైఖరి చైనాకు కంటగింపుగానే ఉండొచ్చు. జపా న్‌తో సంబంధాలు సుహృద్భావంతో ఉండగా, చైనాతో సంబంధాలు అందుకు భిన్నం. సుంకాల వివాదం నేపథ్యంలో భారత్ దగ్గరవుతుందన్న అంచనా చైనాకుంది. ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సుకు మోదీ వెళ్తారా వెళ్లరా అనే సంశయం మొదట్లో ఉన్నా... రష్యా చొరవతో అది సాధ్యపడుతోంది. ఇది సాన్నిహిత్యానికి దారి తీస్తుందా లేదా అన్నది చూడాలి. చైనా ఇప్పటికే ఎరువులు, అరుదైన ఖనిజాలు, సొరంగాల తవ్వకంలో తోడ్పడే యంత్ర సామగ్రి ఎగుమతులపై ఉన్న నిషేధాలు తొలగించటానికి సూత్రప్రాయంగాఅంగీకరించింది. మోదీ చైనా పర్యటనలో ఈ విషయంలో మరింత స్పష్టత వస్తుంది. చైనాతో మన సంబంధాలు బలపడే సూచనలుం డగా, ట్రంప్ సైతం చైనాతో సన్నిహితమై దక్షిణాసియాలో పలుకుబడి పెంచుకోవాలనుకుంటున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన వ్యూహాత్మక ఆధిక్యతను నిలబెట్టుకుంటూ జపాన్, చైనాలతో సఖ్యత కుదుర్చుకోవటం దౌత్యపరంగా మనకు పెను సవాలే. మోదీ దీన్ని ఎలా ఛేదించగలరో చూడాలి.

## ప్రజాస్వామ్యానికే ప్రమాదం!

'ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకువస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా సమాధి చేస్తుంది..' జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు, రచయితలు చేసిన వ్యాఖ్యలివి.. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక.. ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాంతాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. ఈ అనుమానం.. వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే.. ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడి.. ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు.. ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు. అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి.. ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్ లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబసభ్యులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్ర వేసి అనేక సంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. మైనార్టీలైన ముస్లింలు, క్రైస్తవుల పట్ల వివక్ష పెరిగేలా కుట్రలు పన్ని అమలు చేస్తున్నారు. సీఏఏ, ఎన్‌ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మతమార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి.

ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్ పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బీజేపీ ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హై కోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. 'ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేక మంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్లలో మగ్గుతున్నారు.. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చేవారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది' అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్ యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి, 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతిసంవత్సరం వివిధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్ చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్ లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది.

# బిఆర్ఎస్ గెలుపు దిశగా కృషి చేయాలి

- 6గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ అమలు చేసేది ఎప్పుడు.?
- 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు వాటి ఊసెఎత్తడం లేదు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను, ప్రజలకు వివరించాలి
- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దిశనిర్దేశం చేసిన మండల కన్వీనర్ తాటికొండ శంకర్

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు నాయకులు, కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు ఆదివారం మండలంలోని నాగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 420 హామీలు అమలు చేస్తామని వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కేసీఆర్ సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు అందుతున్నాయని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్ననాడు పుట్ట మధు గారు కోటి ముప్పై లక్షలతో రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, అనేక అభివృద్ధి పనులు చేసారని అన్నారు. నాగారం నుండి గుట్ట పొలాలలకు ( రంగపూర్ ) కు వెళ్లే దారి కొంతమేరకు పనులు జరిగిన, చినుకులు పడితే ఇబ్బంది గా మారుతుందండం తో మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ ఆధ్వర్యంలో బురదపై నాట్లు వేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్



తాటికొండ శంకర్, కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపిపిలు ఉప్పరి శ్రీనివాస్, కొట్టె భూమయ్య, కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్లు పోల్దాసరి సాయికుమార్, జాబు సతీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొయ్యడ రవి, ఎద్దు రాజయ్య, నాగారం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఇట్టవేన రవి, బిఆర్ఎస్ నాయకులు పెండ్లి నారాయణ, పంతకానీ రవి, పల్లె నారాయణ, నడిగొట్టు సంపత్, బొడ్డుపల్లి సతీష్, సాగి ఉపేందర్ రావు, గుర్రం శంకర్, కొండిల్ల ఓదెలు ఉడిద శ్రీకాంత్, మాడిశెట్టి రాయ మల్లు, బాలకృష్ణ కొయ్యడకుమార్, కొండిల్ల అనిల్, ఆకనపల్లి సుధాకర్, పొట్ల శంకర్, డబ్బేట రాజయ్యలు పాల్గొన్నారు.

## పిడుగుపాటు తో రైతు మృతి



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ కమాన్ పూర్ :** మండలం లోని గుండారం గ్రామానికి చెందిన రైతు గరిగంటి మల్లయ్య (55) ఆదివారం పిడుగుపాటుకు గురై మృతి చెందాడు.

## తండ్రి జ్ఞాపకార్థంతో దేవాలయం ఆవరణలో సిమెంట్ కుర్చీలు

**మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం, దేవుని పడకల్ గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం తన తండ్రి కాడమోని సాయన్న జ్ఞాపకార్థంగా 31.000 వేల రూపాయలతో 12 సిమెంట్ కుర్చీలను గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో మరియు బస్టాండ్ వద్ద ప్రయాణికులకు కోసం ప్రజలకు అందుబాటు లో కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంతో గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్ట డం జరిగింది అని సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషం గా ఉందని ఆయన అన్నారు.మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం చేస్తున్న మంచి పనులకు గ్రామస్తులు సంతోషంతో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, తుమ్మల రామస్వామి, సత్యం, లక్ష్మయ్య, నవీన్, రాజమోని శంకర్, జినకుంట్ల యాదయ్య, బాలయ్య, వెంకటయ్య, వెంకటేష్, శ్రీను, బాలయ్య, రాజమో ని యాదయ్య మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వీణవంకలో నవరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు.. మహా అన్నదానాలు

**వీణవంక :** వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రులలో భాగంగా ఆదివారంప్రత్యేక పూజలు చేసి, మహా అన్నదానాలు చేశారు. వల్బాపూర్ గ్రామం శివాలయం, వీణవంకలో గౌడసంఘం ఆధ్వర్యంలో వేదపండితులతో ప్రత్యేక పూజలు చేసి, మహాన్నదానం చేశారు. వల్బాపూర్‌లో కాసాని ప్రశాంత్, బావు హరీష్, పోతరవేన సురేష్, వీణవంకలో తాళ్లపెల్లి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమాల్లో వేలాదిమంది భక్తులు హాజరయ్యారు.

# గణనాథుని ఆశీస్సులతో ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలి

**మండల పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వేల్జాల్ గ్రామంలో భవాని మాత ఆలయంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మూర్తి ఏర్పాటు చేసిన గణేష్ పూజకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని ఆ గణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలి అని వారు అన్నారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ,డిసిసి ఉప అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ కున రవికుమార్, సింగల్ విండో మాజీ చైర్మన్ అంజయ్య గౌడ్, మాజీ ఎం పి టి సి అంబాజి మాజీ ఉప సర్పంచ్ బి నర్సింలు అజీజ్, పి .అశోక్ బాబు, ఏ.వెంకట్ రెడ్డి , మండల కాంగ్రెస్ మైనార్టీల అధ్యక్షులు ఎండి ఆరిఫ్ ,గ్రామస్తులు నాయకులు, డేవిడ్, రేణు రెడ్డి, శేఖర్,ఎస్.విజయ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి,ఎస్ భాస్కర్, శ్రీనివాసులు, పి చెన్నయ్య, యుగేందర్ గౌడ్, రాజు, విష్ణు, చింతకాయల లక్ష్మణ్, లింగం యాదవ్, కృష్ణ యాదవ్ శేఖర్, వంశీ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు హెడ్ కానిస్టేబుల్ పదవి విరమణ సందర్భంగా ఘన సత్కారం

**సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు హెడ్ కానిస్టేబుల్ దశరథం ఆదివారం పదవి విరమణ సందర్భంగా ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఇతర నేతలతో కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవలను కొనియాడారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ దశరథం పోలీస్ సేవలను ప్రశంసించారు. 2016 సంవత్సరంలో కడ్తాల్ మండలం ఏర్పాటు నుండి పదవీ విరమణ వరకు కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, విధుల నిర్వహణలో ఆయన నిష్ఠ, నిబద్ధత, సమయపాలన ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. దశరథం ప్రజాభిమానాన్ని గెలుచుకున్న విధానం, నేర నివారణలో ఆయన పాత్రను కొనియాడారు.అందరితో కలుపుగోలుతనం,నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్ నిర్మాణంలో కరోనా సమయంలో, గ్రామాల పండుగల ఉత్సవాలలో ఆయన తోడ్పాటు వెలకట్టలేనిదని అన్నారు. పోలీసు శాఖలో ఆయన చేసిన సేవలు చిరస్మ రణీయంగా నిలుస్తాయని, తదుపరి జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియ జేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సిహెచ్ గంగాధర్,ఎస్సైలు బిఎస్ఎస్ వరప్రసాద్, చంద్రశేఖర్,ఏఎస్ఐ బాల్ రెడ్డి, నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ,సిద్ధిగారి వెంకటేష్, కొప్పు కృష్ణ,గూడెపు మహేష్, కంబాల అంజి, సిద్ధి గారి సురేష్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామంలో ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ఎంపీ నిధుల మూడు లక్షల రూపాయలతో రెండు ఐమాక్స్ లైట్లు బి.సి కాలని లో స్థానిక నాయకుల తో కలిసి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి,ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు యాట నరసింహ, జిల్లా కార్యదర్శి భగవాన్ రెడ్డి, సీనియర్ మార్కెట్ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్, మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాస మూర్తి అంబాజీ జోగు రమేష్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్. బోయ నర్సింలు మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ సీనియర్ నాయకులు అంజయ్య గౌడ్ అశోక్ గుప్త వెంకట్ రెడ్డి డేవిడ్ రేన్ రెడ్డి యూసుఫ్ హరి మోహన్ రెడ్డి శేఖర్, వద్దే రాజు, ప్రవీణ్ రెడ్డి లింగం యాదవ్ విష్ణు,సిహెచ్ లక్ష్మణ్,రవీందర్ రెడ్డి, వెంకట్, రవి, చెన్నయ్య, కృష్ణ యాదవ్, విష్ణు తదితరులు పాల్గొనడం జరిగింది

## వినాయక మండపం దగ్గర ముస్లిం సోదరుడు హుస్సేన్ అన్నదానం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మండలం నంచర్ల లో వినాయక మండపం దగ్గర ఆదివారం ముస్లిం యువకుడు హుస్సేన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి పాల్గొన్నారు. కులమతాలకతీతంగా హుస్సేన్ ప్రతీసారి గణేష్ నవరాత్రులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ పావని వెంకట్ , రైతు సమన్వయ సమితి కన్వీనర్ జె తిరుమల్ రెడ్డి, వార్డ్ నెంబర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఈ రఘునాథ్ రెడ్డి, బి రాజు కుమార్ ,వార్డ్ మెంబర్ ఈ గోపాల్ గౌడ్ సుధీర్ కుమార్ లోకేష్ రాజు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద అన్నదానం



**అగ్నిదారన్యూస్ మహమ్మదాబాద్:** నంచర్ల గ్రామంలోని అంగన్వాడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ముస్లిం సోదరుడు కండక్టర్ హుస్సేన్ కుటుంబం సభ్యుల ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు జరిపించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కండక్టర్ హుసేని మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ అందరమూ భారతీయులమని సోదరులతో కలిసి ఉంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.ఎం. నారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, సీనియర్ వార్డ్ మెంబర్ జే. వీరాజీ, తిరుమలరెడ్డి, బి. మాజీ డిప్యూటీ సర్పంచ్ పావని వెంకట్, బి రాజు,ఈ. రఘునాథ్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా గ్రామంలోని గొల్లగిరి, ఎస్సీ గల్లీలో ప్రగతి యోజన సంఘం ఆధ్వర్యంలో పోతినేపల్లి అంజిలయ్య కుటుంబం అన్నదాన కార్యక్రమం నిర్వహించింది. వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదం అందించి అన్నదానాన్ని గ్రామస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, సత్యయ్య, రాజు, పుల్లయ్య, కృష్ణవేణి, బుచ్చయ్య, అంజయ్య, నర్సింలు, వెంకటయ్య, కాశయ్య, వెంకటస్వామి, మల్లేష్, బాల్ రాజ్, కృష్ణయ్య, రాజు, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన ఈ రెండు కార్యక్రమాలు వినాయకుని భక్తి, సామాజిక సౌహార్దాన్ని ప్రతిబింబించాయి.

## వినాయకుడు వద్ద పుట్ట మధు పూజలు..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం లో గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా వినాయక మండపాల్లో ప్రతిష్టించిన ఆదిదేవుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అనవేన దేవయ్య నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శాలువాతో సన్మానించారు.

## జైపాల్ రెడ్డి నీ పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు వెల్దండ జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పునుంతల మండలం తిరుమలపురం గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం జైపాల్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో, తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ,మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్,తది తరులు పాల్గొన్నారు.

# లింగసానిపల్లి బ్రిడ్జి తో 8 గ్రామా ప్రజల చిరకాల స్వప్నం సాకారం





## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కి పాలాభిషేకం చేసిన ప్రజలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గత ప్రభుత్వంలో 3.5 కోట్లతో నిర్మించిన లింగసానిపల్లి వంతెనపై తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన ఆయా గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూసిన ఈ బ్రిడ్జి మా గ్రామాలకు ఊపిరి పోసింది. రవాణా సౌకర్యాలు మెరుగుపడి, విద్యార్థులకు, రైతులకు పెద్ద ఉపశమనం లభించింది. ఈ చారిత్రాత్మక క్షణాన్ని మా తరతరాలు గుర్తుంచుకుంటాయి అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ వర్షాకాలంలో,పాలెం చెరువు అలుగు పారితే వచ్చే వరద ప్రవాహం వల్ల లింగసానిపల్లి దగ్గర 8 గ్రామాల రవాణా వ్యవస్థ బందు అవుతుందని,గత ఎన్నో దశాబ్దాల నుంచి ఎన్నో ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నా ఎవరు పట్టించుకోలేదు అని అన్నారు,తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య గురించి 8 గ్రామాల ప్రజలతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేసి మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో బ్రిడ్జి నిర్మాణం కోసం 3 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయడంతో లింగసానిపల్లి బ్రిడ్జి నిర్మాణం వల్ల రవాణా సౌకర్యాలు సులభతరం కావడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లకు సులభంగా చేరే మార్గం ఏర్పడింది. విద్యార్థుల విద్య, గ్రామాల అభివృద్ధి కొత్త దిశలో ముందుకు సాగుతుందనే విశ్వాసాన్ని ప్రజలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల,ప్రజలు రైతులు పలువురు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం

**సింగరేణి లో ఎన్నికలు వద్దన్న సంఘాలు ఏఐటియుసి పై విమర్శలు మానుకోవాలి.**
**యాజమాన్యం తో చేసుకున్న వివిధ ఒప్పందాలు సెప్టెంబర్ లో అమలవుతాయి.**
**ఏఐటియుసి నాయకులు.**



**అగ్నిధార న్యూస్ ,(గోదావరిఖని టౌన్):** సింగరేణి పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది గుర్తింపు సంఘం ఏఐటియుసి మాత్రమేనని, సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేయడం ఎనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాత్రమే నని, కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికుల ను తప్పుదోవ పట్టిస్తున్నారని, అట్టి కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి లో గత పది సంవత్సరాలుగా ఎలాంటి సమస్యలు పరిష్కారం కాక కార్మికులు నమ్మకం తో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో హామీ ఇచ్చిన సమస్యల పరిష్కారానికి మా అగ్ర నాయకులు సీతారామయ్య, రాజ్ కుమార్ లు కృషి చేస్తున్నారని, అందులో భాగంగా నవంబర్ 2024, మార్చి 2025 లో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల కు చెందిన పలు సమస్యల్ని పరిష్కరించాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని వారు పేర్కొన్నారు, యాజమాన్యం కొన్నింటిని అంగీకరించి ఈ నెల 20 న వివిధ రకాల సమస్యల పై అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేసిందని, అట్టి సర్క్యులర్ లో పేర్కొన్న అంశాలు సెప్టెంబర్ నుంచి కార్మికుల కు, ఉద్యోగులకు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా కన్వేయన్స్ అలవెన్స్ పెంపు, బంగ్లా అఫ్ కీప్ అండ్ మెయింటనెన్స్ అలవెన్సు, పిట్టర్లకు, ఎలక్ట్రీషియన్ లకు చార్జి అలవెన్సు పెంపు, మైనింగ్ స్టాప్ కు చార్జి అలవెన్సు పెంపు, వాచ్ మెన్ లు, సెక్యూరిటీ గార్డుల కు రికార్డింగ్ అలవెన్స్, సి.ఎస్.పి, సి.హెచ్.పి ఉద్యోగులకు స్పెషల్ అలవెన్సు, ఎం.వి.టి.సి వారికి వొకేషనల్ ట్రైనింగ్ అలవెన్సు, ఎక్స్ ప్లోరేషన్ వారికి క్యాంఫ్ అలవెన్సు పెంపు పై యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేసిందని వారు. 360 మంది కి క్యాడర్ స్కీం ప్రమోషన్ లు ఇప్పించడం జరిగిందని, 2024 సంవత్సరం లో 190/240 మస్టర్లు పూర్తి చేసుకున్న వారికి జనరల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ లు ఇప్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి ప్రమోషన్ లు సెప్టెంబర్ నుంచి వర్తిస్తాయని వారు తెలిపారు. సింగరేణి లో పది సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న సమస్యలను ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత పరిష్కారం చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అదే విధంగా ఆర్జీ వన్ లో గనులు డిపార్ట్మెంట్ ల పై ఉన్న సమస్యలపై మైన్స్, సేఫ్టీ కమిటీ సమావేశాల్లో మరియు జి.ఎం కమిటీ సమావేశాల్లో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని చేస్తున్న విమర్శలను కార్మికులు పట్టించుకోవద్దని, సింగరేణి లో అసలు ఎన్నికలు వద్దన్న సంఘాలు ఏఐటియుసి పై చేసే విమర్శలు నైతిక హక్కు లేదని వారు అన్నారు. కార్మిక సంఘాలు ఇక నైనా ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, నాయిని శంకర్, గొడిశెల నరేశ్, బలుసు రవి, అజీం పాషా, ఉప్పులేటి తిరుపతి, ఎరవెల్లి రాజయ్య, కొప్పుల లింగయ్య, దోరగండ్ల మల్లయ్య, పెద్దెల్లి శంకర్, గోస్కుల శ్రీనివాస్, నిమ్మతి శివ, నాయిని మల్లేష్, శంకర్ రావు, సంపత్ కుమార్, ఓమాజి, రమేశ్, లక్ష్మణ్, సతీష్, అనిల్ కుమార్ గౌడ్, రాజేష్, పడాల కనకరాజు, బుర్ర భాస్కర్ తో పాటు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరద దండిగా.. ప్రాజెక్టులు నిండుగా

ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాజెక్టులు గరిష్ట నీటిమట్టానికి చేరుకున్నాయి. ఉమ్మడి జిల్లాలో గోదావరిపై నిర్మించిన ఎల్లంపల్లి, మానేరుపై నిర్మించిన ఎగువ, మధ్య, దిగువమానేరు ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటితో కళకళలాడుతున్నాయి. కామారెడ్డి, ఎగువ ప్రాంతాలు, ఎస్సారెస్పీ, వరద కాలువ నుంచి వస్తున్న వరద తగ్గుముఖం పట్టింది. దీంతో మానేరు ప్రాజెక్టుల నుంచి దిగువనకు నీటి విడుదల నిలిపివేశా రు. ఎగువమానేరు పూర్తిస్థాయి నీటి మట్టం 2టీఎంసీలు కాగా, ప్రస్తుతం అదేస్థాయిలో ఉంది. ప్రాజెక్టులోకి 5,798 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. 5,798 క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. మిడ్‌మానేరు నుంచి నీటి విడుదల నిలిపివేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 27 టీఎంసీలు కాగా 25 టీఎంసీల నీరుంది. ప్రాజెక్టుకు కీలకమైన మూలవాగు, వరద కాలువ, మానేరు నదుల నుంచి ఇప్పటికీ 20వేల క్యూసెక్కుల నీరు వస్తోంది. మొన్న వర్షాల సమయంలో ఇన్‌ఫ్లో 60వేల క్యూసెక్కుల వరకు వెళ్లిన విషయం తెలిసిందే. 12,930 క్యూసెక్కుల ఔట్‌ఫ్లోను వదులుతున్నారు. లోయర్‌మానేరు డ్యాంకు ఇన్‌ఫ్లో దాదాపుగా నిలిచి పోయింది. నిన్న మొన్నటి వరకు 50వేల క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో మిడ్‌మానేరు నీటిని నిలిపేయగానే 293 క్యూసెక్కులకు పడిపోయింది. మోయతుమ్మెద, మానేరు నుంచి వరద నిలిచిపోయింది. ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన నేపథ్యంలో వా నాకాలం, యాసంగి వరకు వ్యవసాయానికి ఇబ్బంది లేదని నీటిపారుదలశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద అనూహ్యంగా పెరిగింది. మహారాష్ట్రలో కురుస్తోన్న భారీ వర్షాలతో గోదావరికి వరదపోటు పెరగడమే ఇందుకు కారణం. బుధవారం వరకు 5 లక్షల క్యూసెక్కుల వరకు వచ్చిన వరద ప్రస్తుతం 7,60,652 క్యూసెక్కులకు పెరిగింది. కాగా 7,35,847 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో కిందికి వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 20 టీఎంసీలుకాగా, 13.33 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంచుతున్నారు. రెండేళ్ల క్రితం ప్రాజెక్టులో పూర్తిస్థాయి నిల్వ ఉన్న సమయంలో ఎగువ నుంచి ఆకస్మికంగా భారీస్థాయిలో వచ్చిన వరదతో గోదావరిఖని పరిసర ప్రాంతాలు జలమయమయ్యాయి. అందుకే, కేవలం 13 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంచి 62 గేట్లకుగాను 37 గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా వినాయకుని విగ్రహం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నది లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐ పోచలింగం, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తాండ్ర గ్రామానికి చెందిన లష్కర్ శ్రీను గత కొన్ని రోజులుగా క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ,అతనికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు,అతని పదవ తరగతి బ్యాచ్ మిత్రులు మృతి చెందిన శ్రీను కుటుంబానికి అండగా నిలిచారు,మిత్రులు ఆర్థిక సహాయంతో ముందుకు వచ్చి ఇద్దరు కూతుర్ల పేరు మీద 60 వేలు ఫిక్స్ డిపాజిట్ చేయటం జరిగింది. పిల్లలపై చదువులకు ఆర్థికంగా అండగా ఉంటామని మిత్రులు తెలిపారు ఈ కార్యక్రమంలో బండి సుదర్శన్, కె రవి, జూనియర్ అసిస్టెంట్ ఎ రాజు, గంగాపురం రాజు, తడక శేఖర్, రమణమ్మ, నాజియా, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబల ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోనీ పుల్ సింగ్ తండా,మరియు మిలియా తండ గ్రామపంచాయతీ కి చెందిన మెగావాత్ శ్రీను తండ్రి రాములు , మెగావత్ శీను తండ్రి లక్క్య ఇరుపెద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇంటి నిర్మాణనికి సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు ఉప సర్పంచ్ శ్రీను, నవీన్, లక్ష్మణ్,

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగిస్తాం అనడం సరికాదు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం తెలివి తక్కువ తనం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు ,మాజీ ఎంపీ సోయం బాపూరావు లాంటి వారు మాట్లాడడం సరికాదు అని ఎస్టీ సెల్ నాయకుడు వినోద్ అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్క దారి పట్టించడానికి రాష్ట్రంలో ఏదో అలజడి సృష్టించడానికి చేసిన నాటకం బరాబర్ బంజారాలు లంబాడీలు కష్టపడి పైకొచ్చే మనసత్వం ఉన్న వాళ్ళం ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్లను చదువుకుంటూ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటూ అభివృద్ధి చెందుతున్నాం ఇంకా తండా లలో చదువుకోవడనికి పాఠశాలలు లేక ఉండడానికి ఇల్లు లేక తినడానికి తిండి లేక అమ్మాయిలు పుడితే అమ్ముకునే పరిస్థితి ఇంకా గిరిజన లంబాడి తండాలో ఉంది దీన్ని ప్రభుత్వం గుర్తించాలి అన్నారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేసిన బాలాజీ సింగ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండలం జేపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్టఅభివృద్ధికి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ 25వేల విరాళం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార

# యూరియా కోసం రైతుల పడిగాపులు

**ఖానాపూర్/పెంబి/బేల :** నిర్మల్ జిల్లాలో యూరియా కొరత వేధిస్తున్నది. యూరియా బస్తాల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. మహిళా రైతులు సైతం గంట ల తరబడి క్యూలైన్‌లో నిలబడినా దొరకడం లేదు. శనివారం ఖానాపూర్ పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయానికి 450 యూరియా బ స్తాలు వచ్చాయి. దీంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. పోలీసులు చేరుకుని ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున సరఫరా చేశారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పత్తి, మొక్కజొన్న, కంది, వరి పంటలకు యూరియా అవసరం ఉండడంతో గంటల తరబడి వరుసలో నిలబడి యూరియా బస్తాలు తీసుకెళ్తున్నారు.

**పెంబి మండలంలో..**

పెంబి మండలంలోని గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్దకు శనివారం రైతులు చేరుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుం చి దాదాపు 400లకుపైగా రైతులు తరలివచ్చారు. కొందరికి మూడు బ్యాగులు, మరి కొంతమందికి రెండు బ్యాగుల చొప్పున 172 మందికి 450 యూరియా బ్యాగులను అందజేశారు. ఇంకా 200 మందికి పైగా రైతులకు ఒక్క యూరియా బ్యాగు కూడా అందకపోవడంతో అసంతృప్తితో ఇంటికి వెళ్లారు.

**బేల మండలంలో..**

ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని ఆగ్రోస్ సేవ కేంద్రం ఎదుట శనివారం రైతులు బారులుదీరారు. చప్రాల,



చంద్‌పెల్లి, గూడ, మానియార్ పూర్, ఖెడోడ, ఖోగ్దుర్ గ్రామాలతోపా టు సాత్నాల మండలంలోని సైద్‌పూర్, మసాలా(కే), తోయగూడ, దుబ్బగూడ, గ్రామల నుంచి దాదాపు 200 మందికిపైగా రైతులు తరలివచ్చారు. కేంద్రంలో 344 యూరియా బస్తాలు ఉండగా.. కేవలం 95 మందికి పంపి ణీ చేశారు. మిగతా వారు నిరాశగా వెనుదిరిగారు. ఘర్షణలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

# రవాణా చెక్‌పోస్ట్‌ల తొలగింపు

**ఆదిలాబాద్:** సరిహద్దులో రవాణాశాఖ చెక్‌పోస్టులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. జీవో ఎంఎస్ నంబర్ 58ని ఈ నెల 28న జారీ చేసింది. తదనుగుణంగా సరిహద్దుల్లోని రవాణా చెక్‌పోస్టులను తొలగించారు. అయితే ఇప్పటికే అక్కడ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ఆరు నెలల పాటు మొబైల్ స్క్వాడ్ విధులు కేటాయించారు. ప్రధానంగా పన్ను చెల్లించకుండా రాష్ట్రంలోకి సరుకు వాహనాలు రాకుండా చూడటమే వీరి విధి. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే అమల్లో ఉన్న ఆన్‌లైన్ వాహన్ సాఫ్ట్‌వేర్‌ను రాష్ట్రంలో కూడా అమల్లోకి తీసుకువచ్చారు. తద్వారా ఇప్పటి వరకు ఆయా చెక్‌పోస్టుల్లో లభించే వివిధ రకాల సేవలను ఇకపై ఆన్‌లైన్‌లో జారీ చేసేలా ఈ సాఫ్ట్‌వేర్ ఉపయోగపడనుంది. అలాగే వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు గాను మొబైల్ స్క్వాడ్ సరిహద్దులో ఆరు నెలల పాటు సేవలందించనుంది. ఆ శాఖ కమిషనర్ తదుపరి ఆదేశాల మేరకు సిబ్బంది సేవలపై స్పష్టత రానుంది.

**ఉమ్మడి జిల్లాలో...**

ఉమ్మడి జిల్లాలో ఆదిలాబాద్‌లో భోరజ్, ఆసిఫా బాద్‌లో వాంకిడి, నిర్మల్‌లోని భైంసాలో మహారాష్ట్ర కు సరిహద్దుగా రవాణా శాఖ చెక్‌పోస్టులు ఇప్పటి వరకు సేవలందించాయి. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ఆయా చెక్‌పోస్టులను తొలగించారు. అయి తే మొదటి ఆరు నెలలు మొబైల్ స్క్వాడ్ సిబ్బంది ఇక్కడ విధులు నిర్వహిస్తారు. పన్ను చెల్లించని



సరుకు వాహనాలను రాష్ట్రంలోకి రాకుండా చూస్తారు. ఇదిలా ఉంటే భోరజ్‌లో 10 మంది, వాంకిడిలో ఎనిమిది, భైంసాలో ముగ్గురు సిబ్బంది సేవలందిస్తున్నారు. తాజాగా వారిని మొబైల్ స్క్వాడ్ డ్యూటీలోకి మార్చారు.

**సేవలు ఇలా...**

రవాణాశాఖ పరంగా చెక్‌పోస్టుల్లో అందించే సేవలను ఇకపై వాహన్ సాఫ్ట్‌వేర్ ద్వారా స్వచ్ఛంద పన్ను ఆన్‌లైన్‌లో చెల్లించేలా డ్రైవర్లకు అవగాహన కల్పించాలి. తాత్కాలిక పర్మిట్, వాలంటరీ ట్యాక్స్, స్పెషల్ పర్మిట్ ఈ సేవలను ప్రజలు ఇకపై ఆన్‌లైన్ ద్వారా పొందాల్సి ఉంటుంది.

# సర్వే సక్రమమేనా..?

**ఆదిలాబాద్ :** ఆగస్టు 16న జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షం కారణంగా ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలకు నష్టం జరిగింది. వరద నష్టంపై అధికారులు నిర్వహించిన సర్వే నివేదికలో పలు కాలనీల ప్రస్తావన లేకపోవడంతో స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కుండపోత వర్షం కారణంగా వాగులు, కుంటలు, నాళాలు పొంగి ప్రవహించడంతో పలు కాలనీలు జలమయం, పలు ఇళ్లు కూలిపోగా మరికొన్ని ఇండ్లు దెబ్బతిన్నాయి. కాలనీలు జలమయం కావడంతో వరద నీరు ఇండ్లల్లోకి చేరింది. ఇండ్లల్లోకి నీరు రావడానికి కారణాలపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని వివిధ శాఖల అధికారులను కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. కలెక్టర్ సూచనల మేరకు రెవెన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో పాటు ప్రత్యేకాధికారి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సర్వే చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డులు ఉండగా 15 వార్డుల్లో వరదల ప్రభావం ఉందని, 254 ఇండ్లు వరద ప్రవాహానికి గురయ్యాయని సర్వేలో నిర్ధారించారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కుంటలు, వాగులు, నాళాల ఆక్రమణలతో వర్షం నీరు బయటకు పోవడానికి అవకాశం లేకపోవడంతో పాటు



చెరువుల బఫర్ జోన్‌లలో నిర్మాణాలు ఉండడంతో వరద నీరు కాలనీలు ఇండ్లలోకి ప్రవేశిస్తుందని అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను అధికారులు కలెక్టర్‌కు చూపించారు. చెరువులు, కుంటల నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆక్రమణలు తొలగించాలని సూచించారు. పలు వార్డుల్లో మురుగు కాల్వలు నిర్మించడంతో పాటు నాళాలు వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎక్కువగా ప్రభావతమైన వార్డు నంబర్ 3లోని జీఎస్ ఎస్టేట్‌లోకి నీరు రాకుండా రిటేయినింగ్ గోడ నిర్మించాలని సూచించారు. ప్రత్యేకాధికారిగా ఉన్న జిల్లా యువజన, క్రీడలు అధికా మున్సిపాలిటీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారుల నిర్వహించిన సర్వేపై పలు కాలనీ వాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సర్వేలో వరద ప్రభావిత ప్రాంతాలను పూర్తిస్థాయిలో పొందుపర్చాలని కోరుతున్నారు. సర్వే నివేదికపై సమావేశం నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా బఫర్‌జోన్, నాళాల ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ ఫొటోలోని ప్రాంతం ఆదిలాబాద్ పట్టణంలోని ఆరో వార్డు. ఈ నెల 16న కురిసిన వర్షాలతో ఇక్కడ కుమ్మరికుంట కాలువ పొంగి ప్రవహించింది. మత్తడి ప్రాంతాలు ఆక్రమణలకు గురికావడంతో ఇండ్ల మధ్య నుంచి నడుం లోతుకు పైగా వరద ప్రవహించింది. పలు ఇండ్లల్లోకి నీరు ప్రవేశించగా ఒక ఇల్లు కూలిపోయింది. అధికారులు ఈ వార్డులో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. బాధితుడికి రూ. 4 వేల ఆర్థికసాయంతో పాటు 10 కిలోల బియ్యం పంపిణీ చేశారు. సర్వేలో ఈ వార్డు ప్రస్తావన లేకపోవడం, ఇండ్లలోకి నీరు ప్రవేశించి నష్టం జరగడం లాంటి వివరాలు లేకపోవడంతో వార్డు వాసులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి.. జగిత్యాల అదనపు కలెక్టర్

**జగిత్యాల :** సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. జగిత్యాల పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం శాశ్వత బియ్యం దాతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత చేతుల మీదుగా వాల్మీకి ఆవాసానికి 60 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చక్కటి వసతి, భోజనం ఇతర సదుపాయాలు కల్పించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. వాల్మీకి ఆవాసానికి తమ వంతు సాయంగా ప్రతీ సంవత్సరం పిల్లలకు అవసరం అయిన




బియ్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన శాశ్వత బియ్యం దాతల సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తారని అలాంటి వారందరికీ సహాయం అందించడం ఏ ప్రభుత్వాల వల్ల కూడా సాధ్యం కాదన్నారు. సమాజంలోని అందరి అవసరాలను ప్రభుత్వాలు కొంతమేరకే తీర్చే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక స్పృహ కలిగిన ఇలాంటి దాతలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్య ద్వారానే పేదరికంతోపాటు సమాజంలోని అనేక రుగ్మతలను రూపు మాపవచ్చన్నారు. గత 32 సంవత్సరాలుగా సామాజిక స్పృహ కలిగిన దాతల సహకారంతో గ్రామీణ నిరుపేద విద్యార్థులకు భారతీయ సంస్కృతి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, ఎలగందుల కైలాసం, సభ్యులు అశోక్ రావు, సంపూర్ణాచారి, గౌరీశెట్టి హరీష్, గుండా సురేష్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ తో పాటు శాశ్వత బియ్యం దాతలు నూనె శ్రీనివాస్, వావిలాల శేఖర్, దువ్వ రాజు, ఉత్తూరి ఈశ్వర్, యాంసాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ళ గ్రామానికి చెందిన నాప రాములమ్మ మరియు చిక్కండ పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లెళ్ళ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇద్దరు మృతురాల కుటుంబాలకు ప్రగడ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ గౌడ సంఘం అధ్యక్షుడు పందు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్, నరేష్, విష్ణు ,మల్లయ్య, వెంకటయ్య,ఆంజనేయులు, యాదయ్య,ఈదమయ్య , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సందీప్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రెండున్నర లక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాల ఆకాంక్ష సి పి ఎస్ విధానం రద్దే ఏకైక ఎజెండాగా ఆవిర్భవించిన మన టి జి సి పి ఎస్ ఈ యు ఆధ్వర్యంలో తేదీ 01- 09-2025 సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీ అందరి సంపూర్ణ సహకారంతో దశాబ్ద కాల పోరాట ఫలితంగా గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్న విషయం మీ అందరికీ తెలిసిందే. ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్యంలో ఉద్యోగి ఆత్మగౌరవంతో జీవించాలి అంటే అతనికి ఆర్థిక భద్రత కావాలి. ఉద్యోగి ఆత్మగౌరవాన్ని కాపాడే పాత పెన్షన్ సాధనకై. సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవసభ కు ఉద్యోగ,ఉపాధ్యాయులందరు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయగలరు. అని సంఘం రాష్ట్ర నాయకులు సందీప్ కోరారు.

## దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్త

ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారాకొండ మండలం లోని జేపల్లి గ్రామానికి చెందిన కమ్యూనిటీ సభ్యులు శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ హైదరాబాదులోనే వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా స్పందించిన ఉప్పల వెంకటేష్ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట అభివృద్ధికి సిమెంట్, స్టీల్ విరాళంగా అందజేస్తానని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్న ఉప్పల వెంకటేష్ కి అన్ని విధాలుగా అండగా ఉంటాం అని కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని వారు అన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర భావితరాలకు సన్మార్గం....

చిన్నపిల్లల్లో భక్తి భావ్యం పెంపొందించడానికి సీరత్ ఏ ముస్తఫా......

**అగ్నిధారన్యూస్/పెద్దపల్లి** మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర భావితరాలకు సన్మార్గంలో నడవడానికి దోహదపడుతుందని, పిల్లల్లో చిన్ననాటి నుండే భక్తి భావ్యం పెంపొందించడానికి సీరత్ ఏ ముస్తఫా క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక మూన్ ఫంక్షన్ హాల్ లో అహిలే సున్నత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీరత్ ఏ ముస్తఫా క్విజ్ కాంపిటీషన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతు లు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా ముజాహిద్ రజా , మౌలానా అబ్దుల్ ముఖిత్ రజా, ఫజీల్ రజా, సాహిల్ రజా, సైఫ్ రజా, సల్మాన్, ఉస్మాన్ ఆలి, మహ మ్మద్ సాజిద్ మరియు అహిలే సున్నత్ ఫౌండేషన్ సభ్యులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## నాకు అలాంటి ఉద్దేశం లేదు..!

## హీరోయిన్ అంజలికి క్షమాపణలు చెప్పిన హీరో పవన్ సింగ్..!

భోజ్‌పురి సూపర్ స్టార్ పవన్ సింగ్ ఎట్టకేలకు దిగివచ్చాడు. ఇటీవల లక్నోలో జరిగిన స్టేజ్ షోలో అసభ్యంగా హీరోయిన్ నడుమును తాకిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో పలువురు హీరో అనుచిత ప్రవర్తనపై సర్వత్రా మండిపడ్డారు. ఈ ఘటన జరిగిన రెండురోజుల తర్వాత పవన్ సింగ్ మౌనం వీడాడు. హీరోయిన్ అంజలి రాఘవన్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. నటుడి అనుచిత ప్రవర్తనతో మనస్తాపానికి గురైన హీరోయిన్ అంజలి భోజ్‌పురి పరిశ్రమను వీడుతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్ట్‌లో పవన్ సింగ్ స్పందిస్తూ.. 'అంజలి జీ బిజీ షెడ్యూల్ కారణంగా నేను మీ లైవ్ చూడలేకపోయాను. ఈ విషయం నాకు తెలిసినప్పుడు నాకు చాలా బాధగా అనిపించింది. అందరం కళాకారులం కాబట్టి నాకు మీపై ఎలాంటి దురుద్దేశం లేదు. అయినప్పటికీ, నా ప్రవర్తతో మీరు బాధపడి ఉంటే దానికి నేను క్షమాపణలు కోరుతున్నాను' అని పేర్కొన్నారు. అయితే, హీరో పవన్ సింగ్ అంతకు ముందుకు ఓ పోస్ట్ చేశాడు. చేతులు ముడుచుకుని నిలబడి ఉన్న తన చిత్రాన్ని షేర్ చేశాడు. పోస్ట్‌తో పాటు 'ఏక్ కహానీ హై– జిస్ తన్ లగే సో తన్, కోయి నా జానే పీర్ పరాయీ' అని కాప్షన్ పెట్టాడు. లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో 'సైయాన్ సేవా కరే' పాట ప్రమోషన్ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. 'సైయా సేవా కరే' పాట రిలీజ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న అంజలి దగ్గరకు హీరో పవన్ సింగ్ వచ్చాడు. ఆమె అనుమతి లేకుండా ఆమె నడుమును తాకాడు. చీరపై ట్యాగ్ ఉందని, దాన్ని తీసేందుకు అలా చేశానని పవన్ చెప్పినట్లు వీడియోలో వినిపించింది. ఆ క్షణంలో అంజలి నవ్వినప్పటికీ, ఆమె ముఖంలో అసౌకర్యానికి గురైంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే, ఈ వ్యవహారంలో అంజలిని తప్పుపడుతూ పలువురు మీమ్స్ చేయడంతో మనస్తాపానికి గురైంది. బహిరంగంగా ఎవరో అనుమతి లేకుండా తాకితే దాన్ని ఎవరైనా ఆనందంగా స్వీకరిస్తారా? ఆ సమయంలో కొత్త చీర కావడంతో ట్యాగ్ ఉందేమోనని అనుకున్నాను. కానీ, ఆ తర్వాత ఏమీ లేదని తెలిసి కన్నీళ్లు ఆగలేదు. ఇదేందని నిలదీసేలోగానే పవన్ సింగ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది. ఈ ఘటన తనపై తీవ్ర ప్రభావం చూపిందని, అందుకే భోజ్‌పురి సినిమా ఇండస్ట్రీని పూర్తిగా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఎవరి అనుమతి లేకుండా వారిని తాకడం ఎప్పటికీ సమంజసం కాదని.. ఇకపై తాను కుటుంబంతో కలిసి హర్యానాలోనే జీవిస్తానని చెప్పుకొచ్చింది. పలువురు అభిమానులు ఆమెకు మద్దతు ప్రకటించారు.






## ఉస్తాద్ భగత్ సింగ్ నుండి అదిరిపోయే పోస్టర్..

## ఇక జాతర మొదలు

మొన్నటి వరకు రాజకీయాలతో బిజీ బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ తాను కమిటైన ప్రాజెక్ట్‌లకి బ్రేక్ వేశాడు. ఇటీవల ఒక్కొక్కటి పూర్తి చేస్తూ దూసుకుపోతున్నాడు. హరిహర వీరమల్లు చిత్రం కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ మూవీ అభిమానులని కూడా ఏ మాత్రం అలరించలేకపోయింది. ఇక ఓజీ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఏ ప్రాజెక్ట్ ప్రకటించినా అది అభిమానులకే కాదు, టాలీవుడ్ మొత్తానికి ఉత్సాహాన్ని కలిగిస్తుందన్న విషయంలో సందేహం లేదు. ఇప్పుడు అదే స్థాయిలో హైప్ తెచ్చుకుంటున్న సినిమా "ఉస్తాద్ భగత్ సింగ్". ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఒకప్పుడు గబ్బర్ సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన ఈ కాంబో మళ్లీ కలిసి వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫ్యాన్స్ అయితే ఈ సినిమాను ఒక పండుగలా భావిస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఫ్యాన్స్ ముందుగానే పండుగను స్టార్ట్ చేశారు. కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్లడ్ డొనేషన్లు, సోషల్ సర్వీస్ కార్యక్రమాలు మొదలైపోయాయి. ఈ వేడుకలో మేకర్స్ కూడా భాగమవుతూ, ఒకటి తర్వాత ఒకటి సర్ప్రైజ్ గిఫ్ట్స్ ఇస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రీ-లుక్ పోస్టర్ ఈ జోష్‌కు మరింత బలాన్నిచ్చింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక సాంగ్ షూట్ లుక్‌లో కనిపించగా, ఆయన వింటేజ్ మాస్ స్టైల్, ఎనర్జీ ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది.

ఈ లుక్‌లోని కాస్ట్యూమ్, పవన్ బాడీ లాంగ్వేజ్ అంతా అభిమానుల్లో ఫుల్ జోష్ కలిగిస్తుంది. సోమవారం సాయంత్రం 4:45 గంటలకు మేకర్స్ "ఫుల్ మీల్స్" అంటూ హైప్ క్రియేట్ చేయడం చూస్తుంటే, ఈ మూవీ కూడా సూపర్ డూపర్ హిట్ కావడం ఖాయం అంటున్నారు. హరీష్ శంకర్ %–% పవన్ కలయిక అంటేనే ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. "గబ్బర్ సింగ్"లో ఆయన పవన్ మాస్ ఇమేజ్‌ని ఎలా వాడుకున్నారో అందరికీ గుర్తే. ఇప్పుడు మళ్లీ అదే డైరెక్టర్ చేతిలో పవన్ పడడంతో ఈ సినిమా ఫుల్ మాస్ ఎంటర్టైనర్గా వస్తుందన్న ఆశలు పెరిగిపోయాయి. సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ, ఆర్ట్ డైరెక్షన్, యాక్షన్ సీక్వెన్సుల విషయంలో మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారని సమాచారం. పవన్ కళ్యాణ్ స్టామినాకు తగ్గ రీతిలో గ్రాండ్ విజువల్స్ చూపించేందుకు అన్ని విభాగాలూ జాగ్రత్తలు తీసుకుంటున్నాయట. "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమా పవన్ అభిమానుల కోసం ఒక ఫుల్ మాస్ ఫెస్టివల్‌గా మారుతోంది.

## దుబాయ్ బిజినెస్‌మెన్ ప్రేమలో ఈ యంగ్ బ్యూటీ!

టాలీవుడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ రీసెంట్‌గా తన ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రజిత్ ఇబ్రాన్‌తో రిలేషన్‌లో ఉన్నానని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ ప్రకటనా అనంతరం సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే నివేదా తాజాగా తన ప్రేమాయణంకి సంబంధించిన ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఐదేళ్ల క్రితం దుబాయ్‌లో నిర్వహించిన ఓ రేసింగ్ ఈవెంట్‌లో రజిత్‌ను మొదటిసారి కలిశాను. మొదట మేము మంచి స్నేహితులుగా ప్రారంభించాము. ఆపై సమయం గడుస్తూ అభిప్రాయాలు కలవడం, మనసులు దగ్గర కావడంతో ప్రేమలో పడిపోయాము. మా రిలేషన్ గురించి చాలా తక్కువ మందికే తెలుసు. ఇండస్ట్రీలో కూడా ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఈ విషయాన్ని బయటపెట్టడంతో నా మేనేజర్ కూడా షాక్ అయ్యాడు అని చెప్పింది. ఈ ఏడాది అక్టోబర్‌లో మేం ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నాం. పెళ్లి జనవరిలో ప్లాన్ చేస్తున్నాం. తుది తేదీ ఇంకా ఫిక్స్ కాలేదు కానీ, పెళ్లి పనులు మొదలుపెట్టేశాం. మా ఇరు కుటుంబాలు ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాయి. మేము సింపుల్‌గా, కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య పెళ్లిని జరుపుకుంటాం అని నివేదా వివరించింది. మధురైలో జన్మించి పెరిగిన నివేదా, 'మెంటల్ మదిలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. అనంతరం 'చిత్రలహరి', 'బ్రోచేవారేవరురా', 'అల వైకుంఠపురములో', 'రెడ్', 'పాగల్', 'విరాటపర్వం', 'దాస్ కా ధమ్కీ' వంటి సినిమాల్లో నటించింది. సినిమాల పరంగా టాలెంట్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త ప్రాజెక్టులు లేనట్లు తెలుస్తోంది. కార్ రేసింగ్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లోనూ ఆమె ప్రత్యేక ఆసక్తి కలిగి ఉంది. ఇకపై ఆమె వ్యక్తిగత జీవితం కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. పెళ్లి తర్వాత నివేదా సినిమాలు చేస్తుందా లేదా అనేది చూడాలి.





## వరుణ్ సందేశ్ 'కానిస్టేబుల్' మూవీ ట్రైలర్ రిలీజ్

వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ దర్శకత్వం వహించగా బలగం జగదీష్ నిర్మించారు. థ్రిల్లర్ కథతో తీసిన ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఆదివారం జరిగింది. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్ లాంచ్ చేశారు. ఇప్పటివరకు లవర్ బాయ్‌గా నాకు పేరుంది. సినిమాతో పాటు నా పాత్ర కూడా బాగా వచ్చిందని మూవీ టీం చెప్పడంతో చాలా సంతోషం అనిపించింది. తప్పకుండా మా అంచనాలని 'కానిస్టేబుల్' నిలబెడుతుందని అనుకుంటున్నానని వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. మా అందరి కెరీర్ మలుపుతిప్పే చిత్రం ఇది అవుతుంది. వరుణ్ సందేశ్‌కి కూడా కమ్ బ్యాక్ ఇస్తుందని దర్శకుడు ఆర్యన్ సుభాన్ అన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com